95814 19999 చట్టం సాహితీ లోకం

## శ్రీ రా మ నవమి నేడు : శ్రీ రామ నామమే ముక్తికి మార్గం

జగతికి ఆదర్శమూర్తి అఖిల జనుల ఆర్తి
వసుధ లోన వాల్మీకి నుండి వా నరులవరకు
నీదు చరిత ను ఆలపించినవారే..

యక్ష, గాణ గంధర్వులు, సిద్దులు యోగులు
ఋషులు, తాపసులు,పశు పక్షాదులు
నీ సేవలో తరించి పులకించిన వారే

అలగుహుడు,శబరి. రామ దాసులు,
తులసి దాసు, కవయిత్రిమొల్ల ఎందరెందరో
నీ నామ జపమున తరించిరి ఓ రామా .

ఎంతని చెప్పను,ఏమని చెప్పను శ్రీ రామా !
నీదు మహిమలు ఇలలో ఎన్నినని చెప్పను రామా !

సకలగుణ శీల సుగుణాల శ్రీ రామాఓ రామా

శ్రీ -శ్రీ మహా విష్ణువు అవతారమైభువిన వెలసినావు

రా -రామచంద్రమూర్తివై ఇల మానవుడిగాజన్మించి నావు
మాధవుడిగా మము బ్రోచినావు

మ -మహిమలెన్నో చూపిసకలజీవులవె తలుబాపినావు

న -నాగేటి చాలున దొరికిన జననిజానకిని
శివధనుస్సువిరిచి పరిణయ మాడినావు.

వ -వల్మీకంనుండి వినిపించిన నీ దివ్య నామమే
తారకమంత్రమైజగతిన సర్వ శుభములు బడయంగా

మి -మిమ్ముల మది తలచిన మా వెతలుబాపంగా
నీదు చరిత మే సకల పాపహరణము
నిత్య పారాయణ గ్రంధమైన మానసిక సుఘంధము
ఆదికావ్యమై .అల్పులనెందరినో మార్చిన వైనము


జానకి ప్రాణ స ఖు డా..నీల మేఘ శ్యాముడవు
సకల జీవుల రక్షింప జగతికి నీవే రక్షకుడవు
నీనామసంకీర్తనమే లోక సర్వ జనులకు అర్తీ.
అది యే సకల జీవుల ముక్తికి దొరికెడి ప్రాప్తి

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.
కవి, రచయిత.వి. కోట.
చిత్తూరు జిల్లా.
9000169823



95814 19999 చట్టం సాహితీ లోకం

## శ్రీమహా విష్ణువే శ్రీరాముడు



వీరాధి వీరు డయోధ్యాధిపుడు రాముడు
తారక బ్రహ్మము విష్ణ్వావతారు డితడు

శ్రీరామ సీతాముఖానన భృంగమా
కారుణ్య రత్నాకరా నను గావుమా
దారిద్ర్య నాశకా దశరథాత్మజ రామ
నీరదశ్యామ నీవే మాకు కల్పకము

లోకాభి రాముడా లోకేశ్వరేశ్వరుడ
లోకపావని జానకీ మనోహరుడా
పాకారివినుత శీలా పరంధాముడా
కాకుత్థ్సకుల తిలక కళ్యాణరాముడా

కోదండపాణి సంకోచమును వీడు
నీదండగా నుండు నిష్టగొల్చిన వీడు
వేదండము నెక్కి వేంచేసెను వీడు
పాదారవిందాల పాహియనరె నేడు

కలికిగౌతమ సతికి నిజకాయ మొసగాడు

అలగి వాలినిద్రుంచి అభయమిచ్చాడు
అలకడలి వారధి నలవోకగా గట్టె
చెలిసీత విడిపించ కలని రావణుగొట్టె

కపి భానుజునకు కిష్కింధ కట్టబెట్టె
చపల కీశునకట చాంచల్య మరికట్టె
తాపసుల గావ దైత్యులను పడగొట్టె
రిపు విభీషణునకు నృపు పట్టముగట్టె

రచన:: శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

95814 19999 చట్టం సాహితీ లోకం

## దాస్య భక్తి



శ్రీరామచంద్రుని దైవంగా భావించి
గుహుడు భక్తి తత్పరతతో పారవశ్యం చెంది
తన పడవ ద్వారా నదిని దాటించి
భగవంతుని సేవ ద్వారా కృపకు పాత్రుడయ్యెను.

అంజనీ పుత్రుడు ఆంజనేయుడు
సీతారాములనే జననీ జనకులుగా భావించిన
మహనీయుడు
రామబంటు గా ప్రసిద్ధి చెంది
ఆత్మవిశ్వాసం దృఢ సంకల్పంతో
శ్రీరామచంద్రుని అనుజ్ఞపై
సంజీవని తెచ్చి
రామ రావణ యుద్ధంలో లక్ష్మణ స్వామిని
ప్రాణాలను కాపాడి
సాగరాన్ని దాటి సీతమ్మ జాడని కనుగొని
శ్రీరామచంద్రుని చేత సోదర భరతసమానయని
కౌగిలించుకుని
దాస్యభక్తితో భగవంతుని అనుగ్రహ ఆశీస్సులు పొందెను.

జన్మనిచ్చిన తల్లిదండ్రుల
చదువు నేర్పిన గురువులను
సన్మార్గంలో నడిపించిన పెద్దల యందు
నిస్వార్థంగా
వినయ విధేయతలతో
అంకిత భావంతో సేవ చేసిన
మానవుడు జీవన్ముక్తి నొందునన్నారు
నడయాడే పరమేశ్వర ప్రతిరూపమైన
కంచి పరమాచార్య.
అందుకే దాస్యభక్తి జీవన్ముక్తికి ప్రతీక...!

కవి మిత్ర , సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
విశాఖపట్నం

95814 19999 చట్టం సాహితీ లోకం

## శ్రీరాముడు- సద్గుణాభిరాముడు



(ముత్యాల సరాలు)

1.
రాముడనగా ధర్మ వీరుడు!
దాశరథియే దయాశాంతుడు!
జనుల మదిగుడులందు దేవుడు!
కోసలేంద్రుడు రామ చంద్రుడు!

2.
చైత్రమాసపు శుక్లపక్షం
నవమి తిధినే రాము జననం
నీతి ధర్మపు సత్య రూపం
రామనవమే పర్వదినమిల

3.
సకల గుణాభిరాముడు జనుల
మదుల యందున మహా దేవుడు
భువిన "శ్రీరామ జయ రామ జ
యజయ రామ " యు మహా మంత్రము
జనుల వరాల పుణ్యఫలమే!

4.
దశా వతార ములందు సప్త
మైన ఆదర్శ రాముడిలకును
సూర్య వంశ తిలకుడు కరుణా
పయోనిధి నియమాల సారధి

5.
శివధనుస్సును విరచి జానకి
పతిగ వెలిగిన దాశరథియే
ప్రజల అండగ నిలిచినాడోయ్
రామ కథకే మూలమయ్యెను

6.
రామదేవుని పెండ్లి యనగా
ధాత్రిజనులకు భక్తి సందడి
భరత దేశపు సంస్కృతిదియే
జన్మజన్మల పుణ్యచరితుడు!
మనకు రాముడు నిత్య దేవుడు!

రచన:
మహేంద్రాద సింహాచలాచార్య (టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా

95814 19999 చట్టం సాహితీ లోకం

## ..మనిషికి ఔషధాలు ..



సంకల్పమే స్వస్థతకు సంత
ప్రాతఃకాల వ్యాయామం
పరమ ఔషధం
ఉపవాసం ఉత్తమ ఔషధం

ప్రకృతి సిద్ధ ఆహారమే
పరిపూర్ణ ఆరోగ్యానికి బాట
నవ్వు మనోల్లాసానికి మూట
నడక ఉల్లాసానికి
ఉత్సాహానికి ఉత్ప్రేరకం

శాఖాహారంతో సక్రమ జీర్ణ క్రియ
సుఖనిద్ర ప్రకృతి కానుక(వరం)
సూర్యకాంతితో(డివిటమిన్) శ్రీ
శరీర కాంతి

నిత్యయోగతో నవయవ్వనం
ప్రేమ మానవీయత గొప్ప ఔషధం
నడకతో ఉల్లాసం ఉత్సాహం

ఆత్మీయత అనురాగం
అభిమానం ఆదరణ
సౌభ్రాతృత్వం సంఘీభావం

మెరుగైన సామాజిక సంబంధాలు
మానవాళికి గొప్ప ఔషదాలు

అభినందనలు ధన్యవాదాలు
ఆశీస్సులు శుభాకాంక్షలు
పండుగలు సంబరాలు
సహనం సమన్వయం
ఉత్ప్రేరక ఔషధాలు

నేర ప్రవృత్తిని వదలడం
ఆధ్యాత్మికతలో తరించడం
సమాజసేవ చైతన్యానికి
స్ఫూర్తిగా నిలవడం
మానవీయ విలువలను
రక్షించడం జనహితం
న్యాయం ధర్మం పాటించడం

సహనాన్ని పెంచుకోవడం
శాంతిని సౌహార్ధతను పంచడం
మంచి స్నేహితుల సహచర్యం
సజ్జన సాంగత్యం

ధ్యానం సకారత్మక
( పాజిటివ్) ఆలోచనలు
ఈ ఔషధాలను వ్యక్తి
సంకల్పంతో
సంపాదించుకోవాలి
మార్కెట్లో దొరకనివి
మనిషి మనోసంకల్పంతో
లభించే ఔషధాలు మన
చెంత వుంటే ఆరోగ్యపట్ల
చింతవుండదు

చికాకుకు చిరాకుకు వీడుకోలు
ఆందోళన వ్యాకులత తొలిగేను
జీవితంలో ఆనందం ఆరోగ్యం వెలిగేను

నేదునూరి కనకయ్య( కళ్యాణ్)
అధ్యక్షులు తెలంగాణ ఎద్యుకేషన్ ఫోరమ్
9440245771

95814 19999 చట్టం సాహితీ లోకం

## శ్రీరామనవమి పండుగ సాక్షిగా...



పల్లె పల్లెలో ఉండే చిరు ఆలయం
రామ నామం మ్రోగే రామాలయం
రాముని చేర్చుకో హృదయాలయం
ప్రతి గృహము కావాలి దేవాలయం

అయోధ్యలో వెలిగే ఆనంద దీపం
భక్తులు కొలిచేటి శాంతి స్వరూపం
శ్రీరామనామం తొలగించును పాపం
హనుమకు పోగొట్టెను తీవ్ర తాపం

సీతారాముల యొక్క కల్యాణము
ప్రతియేటా జరిపించును లోకము
ఆ జంట దంపతులకు ఆదర్శము
ధర్మానికి వారు చూపిరి మార్గము

అనురాగం,ఆదర్శం కలిగిన జీవితం
మనకు నేర్పు అడుగడుగున హితం
ధర్మానికి లేదు ఎక్కడా ఒక మతం
పఠనీయం, ఆచరణీయం ఆ చరితం

శ్రీరామనవమి పండుగ సాక్షిగా
మనుషులలో మార్పు రావాలి దీక్షగా
మన జీవితం మారాలి ధర్మపథంగా
మనసుని నింపే అమృత సుగంధంగా

E.V.V.S. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



95814 19999 చట్టం సాహితీ లోకం

## ఉద్యమాల చిరునామా ఆర్.కృష్ణయ్య



ఉద్యమాల చిరునామా
పేద బడుగు బలహీన వర్గాల
అభివృద్ధే వీలునామా
బి.సి.ల హక్కుల
సాధనే ఫర్మనా
తన మాట వినని వారికి అవుతుంది జుర్మానా
స్కాలర్ షిప్
హాస్టళ్ల లో సీటు
ఫీజు రీయంబర్స్మెంట్
ఎవరికి రాకపోయినా
కేరాఫ్ అడ్రస్
ఆర్.కృష్ణన్న ఆఫీస్
అధికారులకు సింహ స్వప్నం
బి.సి లకు రాజ్యాధికారమే ఆయన స్వప్నం
అధికార ప్రతిపక్ష పార్టీలతో కలివిడితనం
సమస్యల సాధనే తన ధ్యేయం
నిరుద్యోగ సమస్య
పరిష్కారానికై లక్షలాది మందిని కదిలించిన ధైర్యం
బి.సి లలో రాజకీయ చైతన్యమే
పెంపొందించడమే
తమ లక్ష్యం గమ్యం
ప్రతిరోజు చేస్తారు ధ్యానం
మంత్రులు ముఖ్యమంత్రులు
ప్రధాన మంత్రులు
రాష్ట్రపతులు
ఎవరిని కలిసినా బి.సి.ల సమస్యనే
తన జెండా ఎజెండా
జాతీయ స్థాయిలో
బి.సి.లను సంఘటిత పర్చిన జాతీయ నేత
బి.సి.ల ఆశాజ్యోతి
పోరాటాలే శరణ్యం
లేకుంటే అరణ్యమంటున్న
ఉద్యమాల వీరుడు
పోరాటాల ధీరుడు
అందరి బంధువు
బి.సి.సింధు ఆర్.కృష్ణన్న
అన్నా అంటే నేనున్నా
అని అందుబాటులో
ఉండే ఆపద్బాందవుడు

డాక్టర్. ఎస్.విజయ భాస్కర్,
సైదాబాద్, ౧
హైదరాబాద్

-----------

95814 19999 చట్టం సాహితీ లోకం

## సీతారాముల కళ్యాణం



ఇక్ష్వాక కులతిలకుడు ఇందీవర శ్యాముడు
కౌసల్యా తనయుడు కుశల బుద్ధి కలవాడు
దశరధుని సుతుడు శ్రీరామ చంద్రుడు
ముగ్గురమ్మల ముద్దుల తనయుడు
విశ్వామిత్రుని ప్రియతమ శిష్యుడు
తాటక సంహారి దనుజ మర్దనుడు

షోడశ కళలతో విరాజిల్లిన వాడు
నిరాడంబరుడు మహా వీరుడు
మంచి గుణవంతుడు మహా ధైర్యశాలి
సకల ధర్మరక్షకుడు పితృవాక్య పరిపాలకుడు
కీడు చేయువారిని కూడా క్షమించగల ఉత్తముడు
సచ్చీలుడు, సత్యవాక్పరిపాలకుడు
దృఢ స్వభావి, పవిత్ర శీలుడు
ఆత్మ స్థైర్యుడు, జిత క్రోధుడు
ధ్యుతిమంతుడు అసూయ లేనివాడు
శివ ధనుర్భంగము గావించి సీతను చేపట్టిన వాడు
ఇందీవర శ్యాముడు, ఏక పత్నీ వ్రతుడు
శరణన్న వారిని మన్నించు శాంతమూర్తి
దశకంఠుని సంహరించి సీత చెర విడిపించిన వాడు

అట్టి
సుగుణాభిరాముని కల్యాణోత్సవం
జరుగు ఏటేట చైత్ర శుద్ధ నవమి దినాన
కదలిరండి జనులారా కళ్యాణమునకు
కనులార గాంచి జన్మ ధన్యత చేసుకొందాం!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



95814 19999 చట్టం సాహితీ లోకం

## రణమునకు కారణము ద్రవిణము



( వెన్నెల జల్లులు)

దేముడు ఇచ్చినది మనిషికి ఒక్కటే జీవితము,

దేహము కాదుగా నరుల కెప్పుడు శాశ్వతము,

అట్టి క్షణికమైన జీవనమున ఏల ప్రాఘాతము?

కోరికలు లేని జనులకు కలుగును ప్రశాంతము,

కూర్మిని కురిపించుటకు లేదుగా మానవులకు విశ్రాంతము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

